

మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మడత వెంకట్‌గౌడ్

## బీఆర్ఎస్‌లోకి మడత వెంకట్‌గౌడ్

### హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక

ఇల్లెందు రూరల్, నవంబర్ 11: ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఇల్లెందు, కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియా నాయక్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. గతంలో దసరా ఉత్సవాలకు అనుమతి ఇప్పించాలని కోరుతూ మంత్రి కేటీఆర్‌ను తొర్రూరు సభలో కలిశానని అన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకట్‌గౌడ్‌కు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన సీపీఐ నేతలు

### పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సమక్షంలో హైదరాబాద్‌లో చేరిక



హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నేతలు

ఖమ్మం, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ, ప్రతినిధి): బీఆర్ఎస్‌లోకి చేరికల పరంపరం కొనసాగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద మొత్తంగా కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, టీడీపీ పార్టీ నేతలు చేరుతున్నారు. శనివారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం డివిజన్ సీనియర్ నాయకులు రావుల పాటి రాంప్రసాద్, భద్రాచలం బీజేపీ టికెట్ ఆశించిన వెంకటాపురం ఎంపీపీ సతీశ్, సీపీఐ మండల కార్యదర్శి సునీల్, పలువురు సీపీఐ నాయకులు శనివారం ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జ్ తాతా మధుసూదన్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలోకి చేరిన వారు భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకటరావు విజయానికి కృషి చేయాలని కేటీఆర్ సూచించారు.

## అత్యధిక మెజార్టీ అందించండి

- సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా
- కొత్తగూడెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు



వనమాకు స్వాగతం పలుకుతున్న సుభాష్‌చంద్రబోస్ నగర్ కాలనీ ప్రజలు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 11: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. ఈ సారి కూడా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. కొత్తగూడెం పట్టణంలో శనివారం పర్యటించిన ఆయన.. సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు వనమాకు పూలమాలలు వేసి, మంగళహారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో అందాయని వివరించారు. అత్యధిక నిధులు తెచ్చిన పట్టణాన్ని తీర్చిదిద్దానని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు వేల్పుల దామోదర్, కంచర్ల చంద్రశేఖర్‌రావు, కూరపాటి సుధాకర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బీమా.. ప్రజలకు ధీమా..

- ముఖ్యమంత్రి హామీ ఇచ్చారంటే పక్కాగా అమలుచేస్తారు..
- గ్యారెంటీ లేని కాంగ్రెస్ ఇచ్చే హామీలన్నీ గంగలో కలిసినట్టే..
- 16న ఖమ్మానికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ రాక
- ఖమ్మం నగర రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్



మంత్రి అజయ్ చేపట్టిన రోడ్‌షో ముందు భాగాన బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

ఖమ్మం, నవంబర్ 11: కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమాను ఇస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారంటే దానిని పక్కాగా అమలుచేస్తారని తేల్చిచెప్పారు. కానీ గ్యారెంటీ లేని కాంగ్రెస్ ఇచ్చే హామీలన్నీ గంగానదిలో కలిసినట్టేనని విమర్శించారు. ఖమ్మం నగరంలో శనివారం పర్యటించిన ఆయన.. 25, 26, 37, 38 డివిజన్లలో రోడ్‌షోలు నిర్వహించారు. ముందుగా చర్చికాంపౌండ్ నుంచి ప్రారంభమైన రోడ్‌షో రిక్కాబజార్, కమాన్‌బజార్, కస్బాబజార్, పాత మున్సిపల్ కార్యాలయం మీదుగా ఖిల్లాలోకి ప్రవేశించింది. ఆయా వీధుల్లో అజయ్ ఓటర్లను పలకరిస్తూ.. తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన అనేక పథకాలను తానే స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించానని గుర్తుచేశారు. అదే సీఎం కేసీఆర్ అందించిన సహకారంతో ఖమ్మం నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దానని వివరించారు. మనమంతా ఇంతలా కష్టపడి ఎంతో ప్రేమగా సుందరంగా నిర్మించుకున్న ఖమ్మాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టి మళ్లీ ఆగం చేసుకోకూడదని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అయినా, గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లు పాలించి కూడా ఖమ్మానికి చేసిందేమీ శూన్యమని విమర్శించారు. ఈ నెల 16న ఖమ్మం నగరానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వస్తారని, బీఆర్ఎస్ విజయాన్ని కాంక్షిస్తూ పలు డివిజన్లలో ప్రచారం చేస్తారని అన్నారు. అదే రోజు జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పునుకొల్లు నీరజ, ఫాతిమా, ముక్తార్, గోళ్ల చంద్రకళ, వెంకట్, అలీయా షౌకత్ అలీ, జహీర్ అలీ, మెహబూబ్ అలీ, ఖమర్, షౌకత్ అలీ, పల్లా రాజశేఖర్, ఖమర్, శౌకత్, మెహబూబ్ అలీ, తాజుద్దీన్, శంషుద్దీన్, ఇసాక్, తౌసిఫ్, అప్సర్, ఫిరోజ్, ఇజ్హార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను సక్సెస్ చేద్దాం

- మండలాల నుంచి 60 వేల మంది తరలివచ్చే అవకాశం ఉంది
- సభ సక్సెస్ ద్వారా కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి
- అభివృద్ధిని గమనించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించాలి
- పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ప్రభుత్వ విప్ కాంతారావు



ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు

బూర్గంపహాడ్, నవంబర్ 11: ఈ నెల 13న మండలంలోని లక్ష్మీపురంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి సుమారు 60 వేల మంది తరలివచ్చే అవకాశముందని అన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని, సభ విజయవంతం కోసం నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బూర్గంపహాడ్ మండలంలో శనివారం పర్యటించిన ఆయన.. లక్ష్మీపురంలోని జడ్పీటీసీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బూత్ కమిటీ ఇన్‌చార్జులు, కోఆర్డినేటర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామాల వారీగా జనసమీకరణ చేయాలని సూచించారు. ప్రజలను సభకు తీసుకురావడంతోపాటు వారిని క్షేమంగా ఇంటికి చేర్చాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, పార్కింగ్, సభా ప్రాంగణం తదితర వాటిపై నాయకులు దృష్టి సారించాలని సూచించారు. కేసీఆర్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకొచ్చేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పినపాక పట్టీనగర్‌కు చెందిన తోటమళ్ల భిక్షం కుమారుడు లండన్‌లో ఉద్యోగం చేస్తూ.. తన ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.10 లక్షల చెక్కును పంపినట్టు సమావేశంలో రేగా ప్రకటించారు. అనంతరం తోట మళ్ల భిక్షాన్ని ఆలింగనం చేసుకొని అభినందనలు తెలిపారు. అదేవిధంగా తన నామినేషన్ నిమిత్తం నాయకుడు రూ.5 వేలు అందించినట్టు చెప్పారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కోనేరు చిన్ని, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు శ్రీలత, బిక్కసాని శ్రీనివాసరావు, అన్వర్, ముత్యాలమ్మ, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీశ్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కామిరెడ్డి రామకొండారెడ్డి, మేడం లక్ష్మీనారాయణరెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, దివాకర్‌రెడ్డి, కురుకుంట్ల చినప్పరెడ్డి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, పొడియం నరేందర్, గుల్‌మహ్మద్, బెజ్జంకి కనకాచారి, బానోతు శ్రీను, బిట్రా సాయిబాబా, కాకాని రాంబాబు, గోనె దారుగా, గోనె రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి

- రేపటి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా జన సమీకరణ చేయాలి
- ఏర్పాట్ల పరిశీలనలో రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీ పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, నవంబర్ 11: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి పిలుపునిచ్చారు. దమ్మపేట ప్రాంతంలో ఈ నెల 13న నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనేందుకు సీఎం కేసీఆర్ వస్తున్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభ విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేయాలని కోరారు. శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన దమ్మపేటలోని వ్యవసాయ క్షేత్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దమ్మపేట మండల కేంద్రం నియోజకవర్గానికి సెంటర్ పాయింట్‌గా ఉన్నందునే సభను ఇక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.

**ఏర్పాట్ల పరిశీలన..**

దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం రైతువేదిక వద్ద వ్యవసాయ క్షేత్రంలో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణాన్ని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలకు, అతిథులుగా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు రావు జోగేశ్వరరావు, పైడి వెంకటేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ, దారా మల్లికార్జునరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, దొడ్డ రమేశ్, పర్వతనేని రామకృష్ణ, యార్లగడ్డ బాబు, అబ్దుల్ జిన్నా, బొల్లికొండ ప్రభాకర్, రాయల నాగేశ్వరరావు, జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, గాజుబోయిన ఏసుబాబు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, దారా యుగంధర్, వెంకటరెడ్డి, జల్లిపల్లి శ్రీరామమూర్తి, సున్నం లలిత, బోయినపల్లి సుధాకర్, దారా బాబు, మోరంపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.